## వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతం కోసం పనిచేయండి : మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల కమిటీలు పార్టీ కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామకమిటీ సభ్యులకు సూచించారు. ఆదివారం ఆయన ఆద్వర్యంలో బనగానపల్లె మండల పరిధిలోని యర్రగుడి, బీరవోలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి వైసీపీ గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలను నియమించారు. కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు అనిల్, వైసీపీ నాయకులు యర్రగుడి రామసుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి,ప్రతాప్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివ నారాయణ, గోపాల్, గణ మద్దిలేటి, నాగతిమ్మయ్య, ఉశేనాపురం వైసీపీ నాయకులు గఫూర్, అన్వర్, బీరవోలు వైసీపీ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సబ్బరాయుడు, పక్కీర్‌రెడ్డి, బాలిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికలకు...
# మేమూ.. రెడీ..!

- జనముంగిటలో.. సొత్తా చాటేందుకు పోటీ పడుతున్న టీడీపీ.. వైసీపీ
- కోడుమూరు సర్పంచ్ స్థానంపైనే.. నేతల గురి
- తెరపైకి వస్తున్న సామాజిక వర్గాలు

**కోడుమూరు,నవంబర్ 16, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలను.. ఎప్పుడు నిర్వహించినా... మేమూ.. రెడీ అంటూ ఇటు స్వపక్షం.. అటు ప్రతిపక్షం పార్టీలతో పాటు,వామ పక్షాలు,ఇక్కడున్న రెండు బలమైన సామాజిక వర్గాల నుంచి పోటీ చేసే వారంతా స్థానిక పోరును సా ్వగతిస్తున్నారు. నియోజకవర ్గంలోని ఆయా మండలాల్లో పంచాయతీ ఎన్నికలపైనే హడావిడి నెలకొంది.ఈ ఎన్నికలను రాబోయే జనవరి చివరి మాసంలో నిర్వహించాలని ఒక్క పక్క రాష్ట్ర ఎన్నికల అధికారులు కూటమి ప్రభుత్వానికి పలు దఫాలుగా ఆదేశించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచనను వేగం వంతం చేస్తుందనే విషయం స్పష్టం అవుతోంది. దీనికి ఉదాహరణగా ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సంస్థాగత కమిటిలకు ఎంపికైన అధ్యక్షుల ప్రమాణా స్వీకారోత్స వాలే నిదర్శనం అని చెప్ప వచ్చు. అంతే గాక ఈ సమావేశంలో హాజరైన నేతలు కూడా శ్రేణులకు స్థానిక సంస్థల ఎన్నికలల్లో సత్తా చాటాలని కూడా పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అదే విధంగానే ప్రతి పక్షం...

• వివరాలు 2లో

# జోరుగా..బెల్టు మద్యం..!

- పట్టణం, గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు
- దుకాణాల పక్కనే షాపుల ఏర్పాట్లు
- రాజకీయ అండదండలతో.. ఇష్టారాజ్యం
- నాయకుల గుప్పిట్లో ఎక్సైజ్ శాఖ
- నిర్లక్ష్య వైఖరితో అధికారుల సమాధానం

• వివరాలు 2లో





మా ప్రభుత్వంలో నాణ్యమైన మందు ఇవ్వడంతో పాటు బెల్టు షాపు లేకుండా చేస్తామని కూటమి నాయకత్వం రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చింది. అయితే అధికారం చేపట్టగానే ప్రభుత్వ వైన్ షాపులను రద్దుచేసి ప్రైవేటు వ్యక్తులకు లాటరీ ద్వారా మద్యం షాపులను ఏర్పాటు చేసింది. కానీ స్థానిక నాయకులు దుకాణాలను అడ్డుపెట్టుకొని బెల్టు షాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. ఉదయం ఆరు గంటలు మొదలు రాత్రి వరకు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారనే విమర్శలు వినపడుతున్నాయి. గతంలో పాలన చేసిన వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యం విక్రయించడంతో పాటు అధిక రేట్లకు అమ్మకాలు జరిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన మాటన మరిచి ఇష్టం వచ్చినట్లు మద్యం విక్రయిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

**కర్నూలు నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు, నంద్యాలను అబ్కారీ పర్యవేక్షణ జిల్లాలుగా విభజించారు. వాటిలో కర్నూలు జిల్లా పరిధిలో కర్నూలు, కోడుమురు,నందికోట్కూరు, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, కోసిగి , పత్తి కొండ 8ఎక్సైజ్ స్టేషన్లను కలిగి ఉంది. అదే విధంగా నంద్యాల పరిధిలో నంద్యాల, ఆళ్ళగడ్డ, కోయిలకుంట్ల, బనగా నపల్లి, డోను, ఆత్మకూరు తో కలిపి 6 స్టేషన్లను కలిగి ఉంది. వాటిని జిల్లా పర్యవేక్షక అధికారి నేతృత్వం వహిస్తారు.

**రాజకీయ పలుకుబడితో ఇష్టారాజ్యం..!**

ఈ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో దుకాణాలు దక్కించుకున్న వారు రాజకీయ పలుకుబడితో ఎలాంటి అనుమతులు లేకుండా...

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
# కోటి సంతకాలసేకరణ
### - మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

**ఆళ్లగడ్డ, నవంబరు 16, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ వైఎసా ్సర్‌సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమం ఆదివారం ఆళ్లగడ్డమండల పరిధిలోని బత్తూలూరులోనిర్వహించారు. ఈకార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తు కోటి సంతకాల సేకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణ గురించిప్రజల్లో చైతన్యం తెచ్చేవిధంగా, గవర్నర్ దృష్టికి తీసుకెళ్లెందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. ప్రజా వైద్య సదుపాయాల రక్షణ కోసం ప్రతి సంతకం ప్రజా హక్కులకు ఒక బలమైన స్వరం కావాలన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్య క్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, బత్తులూరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాలొ ్గని వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేశారు.





## అక్రమ కట్టడాలు..
# ట్రాఫిక్‌కు అంతరాయం..!

కర్నూలు జిల్లాలో పేరుగాంచిన సి. క్యాంపు రైతు బజారు అలాంటి రైతు బజార్లో నిత్యం సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కర్నూలుకు వచ్చిన సీఎం నారా చంద్రబాబు నాయుడు సి క్యాంపు రైతు బజార్‌ను సందర్శించి ఇక్కడున్న సమస్యల్ని తెలుసుకొని రైతు బజార్ ను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం దాదాపు 7 కోట్ల రూపాయల వరకు నిధులను రైతు బజారు అభివృద్ధి కోసం సానుకూలంగా స్పందించారు. అయితే ప్రస్తుతం రైతు బజారులో నెలకొన్న పరిస్థితులు వినియోగదారుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి

**కర్నూలు, అర్బన్ నవంబర్ 9 ప్రభాతవార్త** .రైతు బజారు పరిధిలో గతంలో ఉన్న క్యాంటీన్ భవనాన్ని మరమ్మతులు చేసి మూడు షాపులుగా విభజించినప్పటికీ, సంబంధిత నిర్మాణాలు రోడ్డు మీదకు వచ్చి పొడిగింపుగా కట్టడం స్థానికుల విమర్శలకు దారితీస్తోంది. రైతు బజారు ప్రతిరోజూ నిత్యం రద్దీగా ఉండే స్థితి అందరికీ తెలుసు కానీ రోడ్డు పైకి కొత్తగా నిర్మించిన షాపుల వలన రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నా యని ప్రజలు అంటున్నారు. ప్రధానంగా రోడ్డుకు దాదాపు ఆరు అడుగులు ముందుకు వచ్చి కట్టడం వినియోగదారులకు రాకపోకలకు ఆటంకం కలుగు తుందని వాపోతున్నారు. అంతే కాకుండా పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిపేయడం, రోడ్లపైనే తోపుడు బండ్లు మరియు తాత్కాలిక వ్యాపారాలు రహదారిని పూర్తిగా ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ జామ్ లు నిత్య సంఘటనలుగా...



2లో



# భక్త జనసంద్రమైన.. శ్రీగిరి..!





**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు16, ప్రబాతవార్త :** భక్త జనసంద్రముతో శ్రీగిరిక్షేత్రం పోటేత్తింది.అష్టధశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని నిండిపోయాయి.కార్తికమాసం నాల్గవ వారం కావడంతో భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో కిక్కిరిసింది. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో నిండుకున్నాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.క్యూలైన్లు వద్ద వేచి ఉండే భక్తులకు వేకవజాము నుండి వేడి పాలు,అల్పాహరం,భక్తులకు శివసేవకులు అందజేసారు. ఆలయ గంగధర మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యాలో కార్తిక దీపాలను వెలిగించారు.ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు.ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు.మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

# విషపూరితమైన ఆహారంతో.. వన్యప్రానుల.. మృత్యుఘోష...!?

: ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలో పోంచి ఉన్న ప్రమాదం
: శ్రీశైలం దేవస్థానం పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థల డంప్‌పై అటవీశాఖ మౌనం
: గుట్టు చప్పుడు కాకుండా అడవిలో మృతిచెందుతున్న వన్యప్రానుల ఘోష
: పెద్దపులి, చిరుతపులి, అడవి పందులు, చుక్కల దుప్పులు ఆ డంప్ దగ్గరనే ఆహారం
: ఎన్ఎస్‌టిఆర్ సర్కిల్ పరిధిలో నల్లమలలో పోంచి ఉన్న.. ప్రమాదంపై ప్రత్యేక కథనం



**ఆత్మకూరు,నవంబర్16,ప్రభాతవార్త:** దేశంలోనే ఎంతో ప్రసిద్ది గాంచిన దివ్యక్షేత్రంగా అభివృద్ది చేయాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీశైలం పుణ్యక్షేత్రం వైపు అడుగులు వేసిన విషయం అందరికి తెలిసిందే ప్లాస్లిక్ నివారిద్దం పర్యావరణం కాపాడుదాం అంటూ ప్రభుత్వ అధికారులు ప్రతి శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్రతో పరిశుభ్రత పాటించాలంటూ ఎంతో గొప్పగా చెబుకుంటున్న పుణ్యక్షేత్రానికి తిరుమల తిరుపతి శబరిమలై వంటి దేవస్థానాలలో ప్లాస్టిక్ నివారణ వ్యర్థ పదారా ్థలు దేవాలయంలో ఉండే చెత్తచెదారం తొలగించేందుకు ప్రత్యేక టేక్నాలాజిని వాడి కోట్లాది రూపాయాలు ఆలయ అభివృద్ది కోసం ఖర్చు చేస్తున్నారు. ఎన్ఎస్‌టిఆర్ సర్కిల్ పరిధిలోని పెద్దపులుల అభయారణ్యంలో శ్రీశైలం - నాగార్జున సాగర్ టైగర్ ప్రాజెక్టులో వన్యప్రానులకు విష పూరితమైన ఆహారం తీసుకోని వన్యప్రానులను మృత్యుఘోష పడుతునే ఉనా ్నయి. అటవీశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యమా...? లేక నిద్రమత్తు వీడని అటవీశాఖ అధికారులా అనే విషయం అంతు చిక్కడం లేదు. శ్రీశైలంలో అడవి ప్రాంతంలో డంప్ ఏర్పాటు చేయడంపై రాత్రివేళ సమయంలో పెద్దపులి, చిరుతపులి, దుప్పులు, అడవి పందులు వంటి కూరమృగాలు ఈ ప్రదేశంలో సంచరించి విషపూరితమైన ఆహారం తినడంతోనే వన్యప్రానులు మృత్యుఘోష పడుతున్న విషయం అటవీశాఖ రహాస్య నివేదికలో వెల్లడి అయిన్నట్లు విశ్వసనీయమైన సమాచారం. రాత్రివేళ సమయంలో దేవస్థానానికి సంబందించిన వ్యర్థ పదార్థాలు ప్లాస్టిక్ చెత్త, చేదారం వంటి విష పూరితమైన ఆహరం తిని వన్యప్రానులు అటవీలో సంచరిస్తూ మృత్యుఘోష పడుతునే ఉన్నాయి. అటవీ పందులు ఇప్పటి వరకు పదుల సంఖ్యలో మృత్యుఘోష పడిన్నట్లు సమాచారం. నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాను లను సంరక్షణ చేయాల్సి న అధికారులు కేవలం ఆ చట్టాలను సామాన్యులపైన ప్రయోగాలు చేస్తారు తప్పా అడవిలో చెత్తడంప్‌ను ఏర్పాటు చేసి మృతి చెందుతున ్న వన్యప్రానుల సంరక్షణ చేయడం లో అటవీశాఖ సిబ్బంది విఫలమైయ్యారని చెప్పవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవులను సంరక్షణ చేసి అడవి భూములు అక్రమణ చేస్తే ఎంతటి వారినైన ఊపేక్షించే ప్రసక్తే లేదని చెబుతున్న రాష్ట్ర అటవీశాఖ అధికారులు, శ్రీశైలం మృత్యుఘోష పడుతున్న వన్యప్రానులపై ఎందుకు చొరవ తీసుకోవడం అనే విషయంపై పర్యావరణ వన్యప్రానుల ప్రేమికులు వాపోతున్నారు. ఏదిఏమైన్నప్పటికి ఆత్మకూరు వన్యప్రాని డివిజన్ పరిధిలో అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యానికి శ్రీశైలం సమీపంలో అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన డంప్ వ్యర్థ పదార్థలను ఆహారంగా తీసుకోని మృత్యుఘోష పడుతున్న వన్యప్రానులకు సంరక్షణ కరవైందని చెప్పవచ్చు. ఇలాగే కొనసాగితే రాబోయో బావితరాలలో పెద్దపులి, చిరుతపులి మృత్యుఘోష పడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్న నేపధ్యంలో ఇప్పటికైనా ఎన్‌టిసిపి బృందం ఈ ప్రాంతంలో పర్యావేక్షణ చేసి పెద్దపులి చిరుత పులికి పోంచి ఉన్న ప్రమాదంపై నివారణ చర్యలు చేపడుతారా లేక అటవీశాఖ అధికారులు నిద్రమత్తు వీడకుండా అలాగే ఉంటారా అనే విషయాని వేచి చూద్దాం.



ఈ విషయంపై శ్రీశైలం ఎఫ్ఆర్వో పరమేష్‌ను ఆదివారం ప్రభాతవార్త వివరణ కోరేందుకు ప్రయత్నించగా శ్రీశైలం డంప్‌లో వ్యర్థపదార్థలను వన్యప్రానులు తిని మృత్యుఘోష పడుతున్న విషయంపై చరవాణి ద్వారా సమాచారం కోరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా ఆయన సెల్ స్విచ్‌ఆఫ్ అని రావడం జరుగుతుంది. శ్రీశైలం పరిధిలో అటవీశాఖ అధికారులు పనితీరు ఏ విదంగా ఉందో దీని బట్టి అందరికి అర్థం అవుతుంది. 24గంటలు వన్యప్రానుల సంరక్షణ కోసం విధి నిర్వహణలో ఉండాల్సి న అటవీశాఖ అధికారులు కనీసం సమాచారం అడిగేందకు కూడా వారి దగ్గర ఉన్న ప్రభుత్వ పోన్‌లు పనిచేయడం లేదు.

## వైద్యుల నిరక్ష్యానికి..
# తల్లి బిడ్డ.. బలి..!

: సమయానికి వైద్యుల స్పందనకరువై తల్లి బిడ్డల ప్రాణాలు గాలిలో కలిసిన వైనం..!



**ఎమ్మిగనూరు రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త** కర్నూలు జిల్లా కన్నీటి గాథ: కడుపు నిండా విషాదం... కళ్ల నిండా కన్నీరు! ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కర్నూలు జనరల్ ఆసుపత్రి వరకు జరిగిన వైద్యుల నిర్లక్ష్యం ఒక నిండు కుటుంబాన్ని చీకటిలోకి నెట్టేసింది. ఆసుపత్రికి వెళ్లిన తల్లి, బిడ్డ.. ఇద్దరూ శవాలుగా తిరిగి వచ్చిన ఈ ఘోరం మనసును కలచివేస్తోంది.

**నిండు గర్భిణీకి నరకం :** ఎమ్మిగనూరు నియోజకవర్గం ముగతి గ్రామానికి చెందిన 21 ఏళ్ల వయసున్న బాణాల మోనిక తల్లి కాబోతున్న ఆనందంలో ఆసుపత్రిలో చేరింది. కానీ... అక్కడ వైద్యుల నార్మల్ డెలివరీ మంకుపట్టు ఆమె పాలిట శాపమైంది. గంటల తరబడి చేసిన అనవసర ప్రయత్నం ఆ పసి బిడ్డ ప్రాణాన్ని గర్భంలోనే బలి తీసుకుంది.

**అర్ధరాత్రి రెఫరల్ డ్రామా :** ప్రాణం పోయిన తర్వాత, చేతులు ఎత్తేసిన ఎమ్మిగనూరు వైద్యులు.. రాత్రి 2 గంటలకు ఆపదలో ఉన్న మోనిక ను కర్నూలుకు రెఫర్ చేశారు. ఒక ప్రాణం పోయాక కూడా, ఇంకో ప్రాణం విలువ తెలియని నిర్లక్ష్యం అది..!

**మిగిలింది విషాదమే :**

కర్నూలు ఆసుపత్రిలో ఆమెకు ప్రసవం జరిగినా, అప్పటికే బిడ్డ చనిపోయింది. కొద్ది గంటలకే.. అంటే ఉదయం 7:45 గంటలకు, కన్నతల్లి మోనిక కూడా కన్నుమూసింది. రెండు నిండు ప్రాణాలు ఆసుపత్రుల అనాలోచిత వైఖరి ముందు ఓడిపోయాయి. ఖి మా బిడ్డను, మా బిడ్డ బిడ్డను బలి తీసు కున్నది ఈ నిర్లక్ష్యమే! దీనికి ఎవరు బాధ్యులు ? అని కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఈ ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకు లు వనములయ్య, రాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు కళ్ళు తెరిచి, ఈ ఘోరానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం..!

**చిప్పగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త :** చిప్పగిరి మండలంలో తెలుగుదేశం పార్టీలో నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు అందరు కలిసికట్టుగా ఐకమత్యంతో పార్టీ అభివృద్ధికి పనిచేస్తామని ఆలూరు బ్రాంచ్ కాలువ డిసి అధ్యక్షులు నగరడం కృష్ణప్ప పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చిప్పగిరి లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొదటిసారిగా నాయకులు కార్యకర్తలతో కలిసి బేల్డెన్ సొసైటీ బ్యాంకు చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ కుందన గుర్తు సర్పంచ్ కొండా పురుషోత్తం, సీనియర్ నాయకులు రామదుర్గం తిమ్మయ్య ఆధ్వర్యంలో ఆలూరు ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మొదటిసారిగా సమావేశమయ్యారు. చిప్పగిరి మండలం మాజీ అధ్యక్షుడు వైకుంఠం వెంకటేష్, ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిసి ప్రెసిడెంట్ లు ఏరూరు ధనుంజయ, దేగులపాడు ఆంజనేయులు, రామదుర్గం బెల్లం కొండ రామచంద్ర, ఏరూరు మహేష్, బటన్ హాల్ సర్పంచ్ తనయుడు సురేష్, దేగల హాల్ సర్పంచ్ నీలకంఠ చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, పోతురాజుల రాముడు,,తిమ్మాపురం నాగిరెడ్డి, దౌల్తాపురం రామాంజనేయులు, నంచర్ల తిమ్మప్ప, రవితేజ, ఊసినితిమ్మప్ప, గుమ్మనూరు జయన్న, చిప్పగిరి ఎల్లంకి అశోక్, వీర, గుమ్మనూరు శ్రీనివాసులు, బెల్డోన శ్రీనివాసులు, కాజీ పురం శ్రీధర్, తోపాటు తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర్ దోన కిష్టప్ప, రామదుర్గం తిమ్మయ్య, కొండ రామాంజనేయులు, కుందన గుర్తి పురుషోత్తం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీలో ప్రతి నాయకుడు కార్యకర్త అంకితభావంతో క్రమశిక్షణతో పార్టీకోసం పని చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం కుటుంబం అందరూ సమానమే అన్నారు. ఆలూరు నియోజకవర్గం లో టిడిపి ఇన్చార్జి దంపతులు వారి కుటుంబ జ్యోతి శివప్రసాద్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు



పార్టీలో పని చేయాలని కోరారు. ఏ విధంగా నవంబర్ 18 క్రీస్తు శేషులు దివంగత నేత మాజీ కే.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు దంపతులు 19వ వర్ధంతి సందర్భంగా ప్రతి నాయకుడు కార్యకర్త వైకుంఠం కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 18 తారీకు సాయంత్రం మూడు గంటలకు వైకుంఠం దంపతుల సమాధుల వద్ద పూజ నివాళులర్పించి, బస్టాండ్ అంబేద్కర్ నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం చిప్పగిరి బోగలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద టీడీపీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలతో కలిసి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు.. మేమూ.. రెడీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పార్టీ వైసీపీ కూడా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకువచేందుకు పల్లెబాట పడుతున్నారు. ఆ పార్టీకి ఇక్కడ వైద్య విద్య ప్రైవేటీకరణపై నిర్వహించిన భారీ ర్యాలీకి వేలాదిగా వైసీపీ శ్రేణులు తరలొచ్చారు. వీరితో పాటు ఈ సారీ జరిగే పంచాయతీ ఎన్నికల్లో వామపక్షాలు కూడా బరిలో దిగేందుకు సమాలోచనలు చేస్తున్నట్లు సర్వత్రావ్యక్తం అవుతోంది. ఇలా ఎవరి ఎత్తుగడలు ఎలా ఉంటున్నా ప్రధాన పార్టీలైన తెలుగుదేశం,వైసీపీ నేతలకు కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ స్థానంపైనే గురి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ స్థానంలో ఎవరి జెండా ఎగిరినా ఆ ప్రభావం రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశాలున్నాయి. అందుకే కోడుమూరు పంచాయతీ స్థానంపైనే నియోజకవర్గ టీడీపీ నేతలకు సవాలుగా మారిందని చెప్పకతప్పదు. ఆ సవాలను ఎదుర్కొనేందుకు ప్రతి పక్ష వైసీపీ పార్టీలోని నియోజకవర్గ నేతలు ఇప్పటికే వ్యూహం పన్నుతోందని విశ్వసనీయ సమాచారం. ఈ స్థానం కోసం ప్రతి పక్ష పార్టీ ఎన్ని వ్యూహాలు పన్నినా వాటిని చిత్తు చేసేందుకు కూటమి పార్టీలన్నీ ఉమ్మడిగా ఏర్పడి స్థానిక పోరును ఎదుర్కొనే పనిలో నిమగ్నమైందని తెలుస్తోంది.

**తెరపైకి సామాజిక వర్గాలు :** రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఎప్పటిల్లాగానే ఈ సారి జరిగే ఎన్నికలు కూడా ఎన్నికల అధికారులు పంచాయతీ స్థానాలను రోటేషన్ పద్ధతిల్లో రిజర్వేషన్లు కల్పించే అవకాశాలున్నాయి. ఆ ప్రకారంగా జరిగే ఎన్నికల్లో ఈ సారీ కోడుమూరు పంచాయతీ స్థానం ఓ.సి లేదా,బిసి జనరల్ అయ్యే అవకాశాలున్నాయని అధికార వర్గాలు తెలుపుతున్నాయి. ఈ ప్రకారంగా రిజర్వేషన్ కల్పిస్తే గడిచిన పంచాయతీ ఎన్నికల్లో ఇంత వరకు కోడుమూరు పంచాయతీ పరిధిలో అత్యధిక స్థాయిలో బోయ కులస్తులున్నారు. అందుకే ఈ సారైన కోడుమూరు పంచాయతీ బరిలో బోయ కులాలకు అవకాశం కల్పించాలని ఇరు పార్టీలకు చెందిన నియోజకవర్గంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతల దృష్టికి తీసుకుపోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ఇక్కడున్న బోయ కులస్థులల్లో కూటమి పార్టీ ఆశీస్సులు లభిస్తే బోయ బలరామ్ పంచాయతీ ఎన్నికలకు సిద్ధం అయినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై ఇప్పటికే పట్టణంలో అందరి నోటా బలరామ్‌లో పోటీ చేసే ఆలోచనలు ఉన్నాయనే విషయం జోరుగా ప్రచారం సాగుతోంది. అలాగే వైసీపీ నుంచి బోయ బైటింటి రమేష్ నాయుడుతో పాటు క్షత్రియ కులస్థుల నుంచి జీతూరి ప్రవీణ్ కుమార్‌లు పోటీ చేసేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. అదే విధంగా ఈ ఎన్నికల్లో కాప సామాజిక వర్గాలకు చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కె.మధుసూదన్‌రెడ్డి,కరెంట్ మల్లారెడ్డి,అలాగే ఆర్థిక బలైన,పారిశ్రామిక వేత్త అయిన ఒసి సామాజకిక వర్గానికి చెందిన మరోక పేరు ప్రచారంలో ఉంది. ఇలా ఉంటే పంచాయతీ స్థానాలను రోటేషన్ పద్దతిలో జరిగితే కోడుమూరు పంచాయతీ స్థానం ఏర్పాటు అయినప్పటి నుంచి నాటి ఎన్నికల వరకు ఎరుకలి సమాజిక వర్గాలకు అవకాశం రాలేదు. ఇదే జరిగితే కూటమి పార్టీ మద్దతు తో ఎరుకల రవికి అవకాశం కల్పించే అవకాశాలున్నాయి. ఇదే సామాజిక వర్గంలోనే మరో వర్గం నుంచి కూడా బరిలో దిగే అవకాశాలున్నాయి. అందుకే ఈ సారి కోడుమూరు పంచాయతీ స్థానంను ఎరుకలి సామాజిక వర్గానికి దక్కే అవకాశాలున్నదడంతో ఇక్కడున్న ఎరుకలి సామాజిక వర్గాలు పంచాయతీ బరిలో దిగే అవకాశాలున్నాయి.

**మాజీలూ .. సై అంటున్నారు ..! :** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ స్థానంలో గడిచిన పాలక వర్గాలల్లో ప్రధానంగా పంచాయతీ స్థానాలను పొందిన రెండు కుటుంబాల వారే సర్పంచ్‌లుగా కొనగాగిన విషయం తెలిసిందే. అయితే మారిన రాజకీయ పరిణామాల దృష్ట్యా నేడు ఈ రెండు కుటుంబాల మాజీ సర్పంచులు సి.బి లత,కె.యి రాంబాబులు ఒకే పార్టీలో ఉన్నారు. దీంతో ఈ సారి జరిగే ఎన్నికల్లో వీరిలో ఎవరు రంగంలో ఉంటారో అనే విషయం కొసమెరుపు.

## ఆంధ్రుల్లో మొట్టమొదటి రాజకీయ ఖైదీ గాడిచర్ల



**బనగానపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ఆంధ్రుల్లో మొదటి ఖైదీగా గాడిచర్ల హరిసర్వోత్తమరావు పేరు బనగానపల్లె గ్రంథాలయ అధికారి మధుశేఖర్ తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా గ్రంథాలయంలో ఒకకార్యక్రమం ఏర్పాటుచేసి ఆయనను స్మరించుకున్నారు.ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా పత్రిక రచయితీగా, సాహితీకారుడిగా గ్రంధాలయ ఉద్యమ నాయకుడిగా ఆయన తెలుగు జాతికి గాడిచర్ల బహుముఖ సేవలు అందించారు. ఆంగ్లపదం ఎడిటర్‌కు సంపాదకుడు అనే తెలుగు పదం ప్రవేశపెట్టిన వ్యక్తి గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్ఆర్ రంగనాధన్, పోతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య మొదలగువారిని స్మరించుట జాతీయ సాంతత్ర్య సమరయోధులపై ప్రముఖ వ్యక్తులు ప్రసంగాలు చేయడం జరిగింది. అంతకు ముందు గ్రంధాలయ ఉద్యమ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పోతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. పట్టణంలోని గ్రంధాలయ కార్యాలయంలో యువకులు మంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంధాలయ సిబ్బంది అరుణ, గీతామణి, శరత్‌బాబు, పాఠకులు పాల్గొన్నారు.

## శ్రీనేలబెలుం మల్లేశ్వరస్వామి తిరునాలకు సర్వం సిద్ధం



**కొలిమిగుండ్ల, నవంబరు 16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిదిలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో వెలసిన శ్రీనేలబెలుం మల్లేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. శ్రీనేలబెలుం మల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తీక కడ సోమవారం ఘనంగా తిరునాల నిర్వహించడం అనవాయితీ ఇందుకు గాను ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునే విధంగా అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు. గుహలోకి భక్తులు వెల్లడానికి లైటింగ్, క్యూలైన్, లైటింగ్ ఏర్పాటు చేశారు. ఎలాంటి అసౌకర్యాలు భక్తులకు కలుగకుండా అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించినట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులుతెలిపారు. కార్తీకమాసం కడసోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, స్వామివారి ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తున బందార్లపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు యాతం కళ్యాణ్‌రెడ్డి ఏర్పాటు చేశారు. తాడిపత్రి ఆర్టీసీ డిపో నుండి నేలబెలుం మల్లేశ్వరస్వామి దేవాలయం వరకు ప్రత్యేక బస్సులు నడుపుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## అడ్డదిడ్డంగా కల్వర్టు నిర్మాణపనులు



**రుద్రవరం, నవంబరు 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ కొత్తూరు గ్రామ సమీప పరిధిలో కల్వర్టు నిర్మాణ పనులు అడ్డదిడ్డంగా చేపట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కల్వర్టు నిర్మాణం సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పనులు జరగాల్సి ఉంది. అయితే అధికారులు లేకపోయినా సంబంధిత కాంట్రాక్టర్లు కల్వర్టునిర్మాణం చేపట్టారు. కల్వర్టు నిర్మాణం పూర్తి అయినా వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కల్వర్టు వద్ద ఎత్తులు, తగ్గులు లేకుండా రోడ్డును చదునుచేయాల్సి ఉంది. అయితే కాంట్రాక్టర్లు కల్వర్టు నిర్మాణ పనులు పూర్తిచేసి చదును చేయకుండా అలాగే వదలివేయడంతో మట్టి ఎత్తుగా ఉండడంతో వాహనాలకు కిందిభాగంలో తగిలి కార్లకు, ఆటోలకు దెబ్బతింటున్నాయని వాహనదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు వద్ద మట్టిని లెవెల్‌చేసి వాహనాలు సాఫీగా నడిచేవిధంగా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

## వెలుగు ప్రాజెక్టులో పనిచేస్తున్న వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి.



**ఆదోని, నవంబర్ 16, ప్రభాతవార్త :** వెలుగు ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న వివోఏ ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి బసవరాజు అన్నారు. ఆదివారం ఆదోనిలోనీ వెలుగు కార్యాలయంలో వివోఎల యూనియన్ కర్నూల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆదోనిలో వెలుగు వివోఎల యూనియన్ కర్నూలు జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి (సర్ప్ డిఆర్డిఏ) ప్రాజెక్టు నందు గ్రామీణ ప్రాంతాలలోని మహిళా సంఘాల(డి డబ్ల్యూ ఏ సి ఆర్ ఏ) సభ్యులకు, అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలను మరియు ప్రాజెక్టు కార్యక్రమాలను మహిళల గడప వద్దకు చేర్చుటలో వివోఏలు నిరంతరం గ్రామస్థాయిలో పనిచేయు టలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం వివో ఏ ల యొక్క న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని ప్రభుత్వం వివోఏల యొక్క సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజు తెలియజేయడం జరిగింది. జిల్లా కోశాధికారి పద్మావతి గౌరవ సలహాదారు రామలింగప్ప గౌరవ అధ్యక్షులు మద్దిలేటి సహాయ కార్యదర్శి భాస్కర్ నాయుడు మరియు అన్ని మండలాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు



**హొళగుంద, నవంబరు 16, ప్రభాతవార్త ;** రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం వారపు పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, కార్తీకమాసం సందర్భంగా మహిళలు దీపాలు వెలిగించారు. అర్చకులు పంపస్వామి, మహేష్‌స్వామి పూజలు నిర్వహించారు. చిన్నారులు కుంకు, బండారు అంటించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## బొమ్మిరెడ్డిపల్లిలో 17న భీమలింగేశ్వరస్వామి కళ్యాణం

**వెల్దుర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో జాతీయరహదారి ప్రక్కన కర్నూలు రోడ్డులో వెలసిన శ్రీ అన్నపూర్ణసమేత భీమలింగేశ్వరస్వామి ఆలయంలో భీమలింగేశ్వరస్వామివార్ల కళ్యాణమహోత్సవం ఈనెల17న సోమవారం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ నిర్వాహకులు పూడురు లక్ష్మీరెడ్డి, నాగేశ్వరమ్మ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారికి అభిషేకాలు చేసి శ్రీ పార్వతిపరమేశ్వరుల లీలా కళ్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రాల నడుమ నిర్వహిస్తున్నామన్నారు. భక్తులందరికి కార్తీకమాస వనభోజన (అన్నప్రసాద వితరణ)కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంకాలం స్వామి వారి పల్లకిసేవ, జ్వాలాతోరణం, లక్షదీపోత్సవం మహామంగళహారతి, అల్పాహార వితరణ ఏర్పాటుచేశామన్నారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై ఆ స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

## ఎస్సీ కాలనీలో నూతన పైపులైన్



**పాములపాడు, నవంబరు 16, ప్రభాతవార్త :** పాములపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత కొన్నిసంవత్సరాలుగా ఉన్న పైపులైన్ లీకేజిలు కావడంతో సర్పంచ్ మేకల భాగ్యమ్మ నూతన పైపులైన్ వేసి త్రాగునీటి సమస్య లేకుండా పరిష్కరించారు. పాత పైపులైన్ వుండడంతో కొళాయిలకు సరిగా నీరు రాక లీకేజిలతో నీరు కలుషితం కావడం జరుగుతుందని కొత్త పైపులైన్ ద్వారా రక్షిత మంచినీటిని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేకల రాజశేఖర్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు నిఘంటవులు - సుల్తాన్



**వెలుగోడు, నవంబరు 16, ప్రభాతవార్త :** గ్రంథాలయాలు విద్యార్థులకు, పాఠకులకు నిఘంటవులుగా ఉపయోగ పడుతాయని సీనియర్ పాత్రికేయులు జమాల్‌సాహెబ్‌గారి సుల్తాన్‌మోహిద్దీన్ అన్నారు. అదివారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల భాగంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల్లో పాత్రికేయులు పాల్గొన్నారు. గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, రంగనాథన్, పోతూరి నాగభూషణం, వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయన మాట్లాడుతూ హరిసర్వోత్తమరావు ఉమ్మడి కర్నూలు జిల్లాలో జన్మించి అయన విద్య ఇక్కడనే అభ్యసించడం జరిగిందన్నారు. కొంత మంది సహాయ సహకారులతో మద్రాస్ విశ్వవిద్యాయలంలో ఎంఏ పూర్తి చేసుకొని ఉపాధ్యా శిక్షణ కాలంలో బకించన్ చటర్జీ చేపట్టిన ఉద్యమంలో నాయకుడై ఉద్యమాన్ని నడిపించారన్నారు. ఈయన ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో బ్రిటిష్ ప్రభుత్వం ఎటువంటి ప్రభుత్వం పొందకుండా అంక్షలు విధించిందన్నారు. అయినప్పటికి అయన స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్యమకారుల స్పూర్తితో ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించారన్నారు. 1934వ సంవత్సరం నుండి జాతీయ గ్రంథాలయ ఉద్యమానికి శాశ్వత అధ్యక్షునిగా విధులు నిర్వహించారన్నారు. పాత్రికేయులు హరి, చాంద్ బాషా, సాబీర్, ముస్తాక్ అహమ్మద్, చంద్రశేఖర్, లాలు నాయక్, రాము, నూరుల్లా, రాఘవేంద్ర, స్థానిక గ్రంథాలయాధికారిణి సుమలత, సాయి మెడికల్ యజమాని రాము, పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్బంగా శివలింగానికి అభిషేకం



**ఆళ్లగడ్డ, నవంబరు 16, ప్రభాతవార్త:** కార్తీకమాసం సందర్బంగా ఆదివారం శిల్పావెంచర్ నందు తాత్కాలిక ఏర్పాటు చేసిన శివలింగానికి ఘనంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రామ గోపాల్‌రెడ్డి, కమిటీ సభ్యుల అధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా సభ్యులుపాల్గొన్నారు. కార్యక్రమంలో నాగేంద్రకుమార్ టెంట్‌హౌస్ కుమార్, ప్రవీణ్, నరసింహా, రామన్నరెడ్డి, మధూరి, ఉషా, సుధా పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి సీఎం సహాయ నిధి కింద రూ.5 లక్షలు అందజేత



**మంత్రాలయం, నవంబరు16, ప్రభాతవార్త ;** మంత్రాలయం నియోజకవర్గంలోని ఎరిగేరి గ్రామానికి చెందిన టీడీపీ పార్టీ సీనియర్ కార్యకర్త భీమన్న గారి కుమారుడు ప్రమాదవశాత్తు ఇటీవల మృతిచెందాడు. మంత్రాలయం టీడీపీ పార్టీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును బాధితా కుటుంబ సభ్యులకు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యతన్నారు. భీమన్న గారి కుటుంబానికి ఈ సాయం కొంత ఆర్థిక భరోసానిస్తుందని ఆశిస్తున్నామన్నారు. మంత్రాలయం ప్రాంతంలో ప్రతి కార్యకర్తకు, సాధారణ ప్రజలకు టీడీపీ పార్టీ, మన రాఘవేంద్రరెడ్డి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ కౌతాళం మండలాధ్యక్షులు సురేష్‌నాయుడు, సతీష్‌నాయుడు, టీబీ ఎల్ఎల్‌సీ చైర్మన్ టిప్పుసుల్తాన్, సొసైటీ చైర్మన్ వెంకటపతిరాజు, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, టౌన్ అధ్యక్షులు రాజానంద్, డైరెక్టర్ నరసింహా, గిరి, మహాదేవ, గ్రామ నాయకులు గిడ్డయ్య, సీనియర్ నాయకుఉలు ఆంజనేయ, అంజి, నాగరాజు, ఐటీడీపీ షబ్బీర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సమ్మేళనంను జయప్రదం చేయండి



**ఎమ్మిగనూరు రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఆదోనిలో నిర్వహించు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18, 19 న చేపట్టే పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనమును జయప్రదం కై కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్,రైతు సంఘం నాయకులు వెంకటేష్,బిజీ విరుపాక్షి నాయుడు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ లో అధిక వర్షాలు రావడం వలన రైతులు వేసుకున్న పంటలు ఉల్లి,ప్రత్తి,మిరప, ఆముదము, వేరుశనగ, మొక్కజొన్న,సజ్జ,కొర్ర, ఆముదము,తదితర పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగినది.కాబట్టి ఈ సంవత్సరం ఎక్కువ శాతం మన కర్నూలు జిల్లాలో పత్తి పంట వేయడం జరిగింది. అధిక వర్షాల వల్ల ప్రత్తి పంట ఎక్కువ దిగుబడి రాకపోవడం గిట్టుబాటు ధరలు లేక నష్టపోవడం జరుగుతుంది కాబట్టి ఆదుకోవలసిన కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వినటానికి 8000 రూపాయలు ఏమాత్రం సరిపోవటం లేదు,పెరుగుతున్న పెట్టుబడి ఖర్చుల కు అనగుణంగా క్వింటానికి 12 వేల రూపాయలు ప్రకటించి,ప్రభుత్వం మే నేరుగా సి సి ఐ ద్వారా రైతుల నుండి పత్తిని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఏఐకేఎస్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు రాజన్ క్షీర సాగర్,రావుల వెంకయ్య,రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఈశ్వరయ్య,కే వి వి ప్రసాద్,రాష్ట్ర రైతు సంఘం గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం పాల్గొంటారని వారు తెలిపారు.

## ప్రజా సమస్యలపై పాత్రికేయుల అలుపెరగని పోరాటం

**ఆత్మకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై పాత్రికేయులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఆదివారం జాతీయ మీడియా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆర్అండ్‌బి ప్రభుత్వ అతిది గృహంలో ఆత్మకూరు జర్నలిస్టుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ మీడియా దినోత్సవం నిర్వహించుకోని జర్నలిస్టుల ఐక్యతను చాటుకున్నారు. ఎందరో జర్నలిస్టులు ప్రజా సమస్యలపై పోరాటం చేసి కలం వీరులు అమరులయ్యారని వారందరికి నివాళ్లులర్పిస్తూ వారి సహాసాలను రచనలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రవికుమార్, మధు, ఆనంద్, సురేష్, జలంధర్, సైపుద్దిన్, వాహిద్, ఖాదర్, రాజశేఖర్, అన్వర్, పుల్లయ్య, రమణ, హరిష్, కుమార్, చంద్ర, తదితరులు పాల్గోన్నారు.

## బూదూరులో కోటి సంతకాల సేకరణ

**- వైసీపీ నాయకులు జక్కయ్య ఆధ్వర్యంలో నిర్వహణ**

**మంత్రాలయం, నవంబరు 16, ప్రభాతవార్త ;** మండల పరిధిలోని బూదూరు గ్రామంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు జక్కయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ముందుగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జక్కయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదలకు సకాలంలో వైద్య సౌకర్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చేశారన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఆందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలు.. ట్రాఫిక్‌కు అంతరాయం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మారిపోయాయి. మెయిన్ రోడ్ నుంచి రైతు బజారు దాటాలంటే వాహనదారులు దీర్ఘకాలంగా ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి అక్రమ నిర్మాణాలు, రహదారి పై వ్యాపారాలు జరుగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారి చేస్తుంది. కొంతకాలం మాత్రమే చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వాటి ప్రభావం తాత్కాలికంగానే ఉండిపోయింది. తిరిగి అదే పరిస్థితులు పునరావృతమవుతున్నాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా రైతు బజార్లో రైతులు అమ్మాల్సిన కూరగాయలు కొంత వరకు మాత్రమే వారు తెచ్చుకున్న కూరగాయలు అమ్ముకుంటున్నారు. కానీ దళారులు నిత్యం వ్యాపారం చేస్తూ రైతులకు స్థలాలు సర్దుబాటుగాక తీవ్ర విమర్శలకు దారితీస్తున్న విమర్శలు లేకపోలేదు. ఈ దందా వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నిత్యం జరుగుతున్న విషయమే అయినా వీటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం పరిపాటిగా నడుస్తుంది. ప్రతి సోమవారం సి క్యాంప్ రైతు బజార్ కు వివిధ రూపాలలో అర్జీలు రావడం పరిపాటిగా నడుస్తుంది. ఈ విషయాన్ని అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని రైతులు వినియోగదారులు కోరుతున్నారు. ప్రధానంగా రైతు బజార్లలో కూరగాయల ధరలు అంచనా 36 వుంటే 40 అమ్మడం 42 ఉంటే 45 లేదా 50 రూపాయలు అమ్మడం పరిపాటిగా నడుస్తున్న ఎవరు ఏం చేయలేకపోవడం ప్రతి ఒక వినియోగదారులు తప్పక కొనుక్కుని వెళ్లడం పరిపాటిగా జరుగుతుంది. బోర్డు మీద ఉన్న రేటును ఎక్కువగా నమ్ముతున్నారని నిలదీసి అడిగితేనే 100 గ్రాములు 50 గ్రాములు రాయి పెట్టి వేస్తున్నాము. అని అంటున్నారు. లేదంటే వాళ్లు అడిగిన ధరకు కూరగాయలు కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. అధిక ధరలకు కూరగాయలు అమ్మడం నిత్యం జరుగుతున్న వాటిని కట్టడి చేసే పనిలో అధికారులు విఫలమయ్యారని వినియోగదారులు అంటున్నారు. ఇకపోతే రైతు బజార్ ఆనుకుని క్వాటర్స్ పక్కన ఉన్న కాలీ స్థలంలో నుండి గోడ వెంట చెత్తాచెదారం పడేయడం ద్వారా దుర్వాసన వెదజల్లుతుంది. చిన్న గేటు ద్వారా కూరగాయలు పండ్లు తెచ్చుకునే రైతులు, వ్యాపారస్తులు వారికి నచ్చినట్లు అధిక మొత్తంలో తీసుకొచ్చి చిన్న గేటు గోడవెంట అరటి పళ్ళను, అరటి కొమ్మలను సరుకును నిలువ చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు అన్న విమర్శలు లేకపోలేదు. ఇకనైనా సి క్యాంప్ రైతు బజార్ లో ఉన్న సమస్యలని త్వరగా పరిష్కరించి ఇటు రైతులకు అటు వినియోగదారులకు మేలు జరిగేలా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

## జోరుగా..బెల్టు మద్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** బెల్టు షాపులను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. ఎమ్మిగనూరు పరిధిలో పలు మద్యం దుకాణాల పక్కనే కూల్‌డ్రింక్ షాపుల పేరుతో గదులను లీజుకు తీసుకొని మద్యం సేవించడాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఏకంగా భారీ షెడ్ కేటాయించి మరీ మద్యాన్ని విక్రహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. వేళాపాళా లేకుండా స్టాక్ లోడింగ్ పేరుతో అర్ధరాత్రి వరకు కొన్ని దుకాణాలు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా దీనివల్ల లక్షల రూపాయలు పెట్టి అనుమతులు పొందిన బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు నష్టపోతున్నామని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు సమీప గ్రామాల్లో మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. పల్లెల్లో తాగడానికి చుక్క నీరు లేకపోయినా మద్యం మాత్రం ఏరులై పారుతోందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దుఖాణాల నిర్వహణవల్ల కష్ట పడి సంపాధించుకున్న పైకం మద్యం పాలవుతోందని వారు వాపోతున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చోద్యం చూస్తున్నట్లు వాపోతున్నారు. సీఎం చెప్పినా తీరు మారని వైనం..! రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొత్త మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. తొలుత మద్యం షాపుల టెండర్లలోనే కొంత మంది రాజకీయ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో సీఎం చంద్రబాబే నేరుగా రంగంలోకి సదరు నేతలను హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. అదే క్రమంలో మద్యం వ్యవహారంలో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరిస్తే ఉపేక్షించేదే లేదని స్పష్టం చేసినా నేటికీ కొంతమంది తమ తీరును మార్చుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో వైసీపీ నాయకులు కూడా ఇదే తరహాలో వ్యవస్థలను పరిగణలోకి తీసుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే ప్రజాగ్రహానికి గురి కావాల్సి వచ్చింది. అయినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా మద్యంలో అక్రమార్జన లక్ష్యంగా కొంత మంది అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు కూటమి ప్రభుత్వానికే తలవంపులు తీసుకొచ్చేలా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై ఎమ్మిగనూరు ఎక్సైజ్ శాఖ అధికారిని వివరణ కోరగా నిర్లక్ష్య వైఖరితో సమాధానమిచ్చారు. 21 నెలల నుంచి వాహనాలకు డీజిల్ ఏర్పాటు, పెండింగ్లో ఉన్న ఆఫీసు కరెంటు బిల్లులు, పాత బిల్డింగ్లో ఆఫీసు నిర్వహణ వంటి సమస్యలపై రాయండి అంటూ సంబంధం లేనివిధంగా సమాధానం ఇస్తున్నాడు.

## శ్రీచౌడేశ్వరీదేవి దేవస్థానానికి రూ.25 వేలు విరాళం



**బనగానపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త :** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానానికి ఆదివారం హైదరాబాద్ వాస్తవ్యులు కీ.శే.ముంగర చంద్రశేఖర్ జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని ముంగర నాగరాణి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.25,116ల చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయమర్యాదలతో పూలమాలవేసి శాలువతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుందాం..!

**మంత్రాలయం, నవంబరు 16, ప్రభాతవార్త ;**



గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుందామని గ్రంథాలయ అధికారి జె.వసంతలక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆదివారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, ఆర్.రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జె.వసంతలక్ష్మి గ్రంథాలయాల ఏర్పాటకు కృషి చేసిన వారి సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠకులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాలు ఎప్పుడో..!

**- బీసీ కార్పొరేషన్ రుణాల కోసం నిరుద్యోగుల ఎదురుచూపులు**
**- తొమ్మిది నెలలైనా లబ్ధిదారులకు అందని రుణాలు**


ఫైల్

**హాలహర్వి, నవంబరు16, ప్రభాతవార్త;** నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించింది. దీంతో నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటివరకు 9 నెలలు గడిచినా ఇంతవరకు రుణాలు మంజూరు కాలేదు. రుణాల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు.. హాలహర్వి మండలంలోని 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలోని ఇండియన్ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తదితర బ్యాంకులకు మండలంలోని దాదాపు 50 యూనిట్లు ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసింది. సబ్సిడీ బీసీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం మండలంలో దాదాపు 900 మంది నిరుద్యోగ యువత యువకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు అధికారులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల బ్యాంకు అధికారులు, జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 42 మంది అభ్యర్థులను ఎంపిక చేసి రుణాలు మంజూరు కోసం ఆయా శాఖల బ్యాంకు అధికారులకు సిఫారసు పంపించారు. బీసీ రుణాల కోసం ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ అమౌంట్ 50 శాతం ఇస్తుంది. అయితే రుణాల కోసం ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అమౌంట్ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయలేదు. రుణాల కోసం దరఖాస్తులు చేసుని మూడు నెలలవుతున్నా రుణాలు మంజూరు కాలేదని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కోసం ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ అమౌంట్ 50 శాతం ఖాతాలో జమ చేస్తే తప్ప రుణాలు ఇవ్వమని బ్యాంకు అధికారులు తెగేసి చెబుతున్నారు. దీంతో ఏమి చేయాలో తెలియక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

**- పలుకుబడి ఉన్న వారికే రుణాలు**

ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పిచాలన్న లక్ష్యంతో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసింది. అయితే బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు విషయంలో మండలంలోని రాజకీయ పలుకుబడి ఉన్న వారినే రుణాల మంజూరు కోసం ఎంపిక చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజమైన లబ్ధిదారులకు కాకుండా రాజకీయ నాయకులు అధికారులపై ఒత్తిడి చేసి తాము చెప్పిన వారినే బీసీ కార్పొరేషన్ రుణాలకు ఎంపిక చేయాలని ఆదేశించారు. నాయకుల ఒత్తిడి భరించలేక అధికారులు రాజకీయ పలుకుబడి ఉన్న వారినే రుణాల మంజూరుకు ఎంపిక చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్ని అర్హతలు ఉండి తమకు రుణాలు మంజూరు చేయలేదని అర్హులైన లబ్ధిదారులు వాపోతున్నారు.

**- బ్యాంకులో దళారుల వ్యవస్థ**

ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు విషయంలో బ్యాంకులో కూడా దళారుల వ్యవస్థ జోరుగా సాగుతోంది. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలంటే బ్యాంకు అధికారులకు పరిచయాలు ఉన్న కొంత మంది దళారులు లబ్ధిదారులతో డీల్ మాట్లాడుతున్నట్లు సమాచారం. బ్యాంకు మేనేజర్ నాకు బాగా తెలుసు నేను చెబితేనే మేనేజర్ రుణాలు ఇస్తారు. నీకు రుణం ఇప్పిస్తా.. మాకు ఎంత ఇస్తావని బహిరంగానే లబ్ధిదారులతో డీల్ మాట్లాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాకు కమీషన్ ఇవ్వకుంటే నీకు లోన్ ఇవ్వకుండా చేస్తామని దళారులు లబ్ధిదారులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు దళారుల జోక్యం, రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా నిజమైన లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**- అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలి-**

బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు విషయంలో బ్యాంకు అధికారులు, మండలస్థాయి అధికారులు రాజకీయ నాయకులకు, దళారుల మాటలు వినకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పిం చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసింది. రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా అర్హులైన వారికే రుణాలు ఇవ్వాలి.



**అర్హులైన వారికే రుణాలు అందేలా చర్యలు- వరలక్ష్మి, ఎంపీడీఓ, హాలహర్వి**

ఈ ఏడాది ఫిబ్రవరిలో హాలహర్వి మండలానికి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు 50 యూనిట్లు మంజూరు చేయడం జరిగింది. రుణాల కోసం మండలంలో దాదాపు 900 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇంటర్వ్యూలు నిర్వహించి రుణాల మంజూరు కోసం బ్యాంకు అధికారులకు జాబితాను పంపించాం. అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకుంటాం.

## నేటి నుండి సిపిఎం రిలే నిరాహార దీక్షలు



**మిడుతూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు వెంటనే మద్దతు ధరతో కొనాలని కోరుతు ఈ నెల 17 నుండి నందికొట్కూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార చేపడుతున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం మిడుతూరు మండలంలోని కాజీపేట గ్రామంలో మండల నాయకులు ఓబులేషు, ఇంగస్వామి, గ్రామ రైతులతో కలిసి రిలే దీక్షల కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం రూ.2400 మద్దతు ధరతో మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎలాంటి కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తు రైతును తీవ్రంగా మోసం చేస్తున్నదని ఆయన విమర్శించారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు ఈ నెల 17 నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని కావున రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. రైతులు, స్తానిక సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులను ఆదుకోవాలి



**ఆలూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** నష్టపోయిన ఉల్లి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైసిపి సమాచార హక్కు విభాగ జిల్లా ఉపాధ్యాక్షుడు కొట్టాలరాజు డిమాండ్‌చేశారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు కర్నూలు జిల్లాలో వందాది మంది రైతులు ఉల్లిసాగు చేసి తీవ్రంగా నష్టపోయారని పెట్టిన బడులు కూడా అప్పుల పాలయ్యారని, ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని రూ.50 వేలు రైతుల ఖాతాలో వేస్తామని ప్రకటించి ఇంతవరకు ఎలాంటి సహాయం చేయలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏనాడు రైతులు రోడెక్కిన దాఖలాలు లేవని ఇప్పటికైన కూటమి ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## ఆర్టీసీ స్వీపర్ల సమస్యలు పరిష్కారించాలి



**నందికొట్కూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** స్తానిక ఆర్టీసీ బస్టాండులో పని చేస్తున్న స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కారించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక ఆర్టీసీ డిపో ఆవరణంలో రామసుబ్బమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు స్వీపర్లు చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, కాంట్రాక్టర్లు వీరి గురించి పట్టించు కోవంలేదని, స్వీపర్లకు ఇవ్వాల్సిన పరికరాలు బ్లౌస్‌లు, మాస్కులు, యూనిఫాం ఇవ్వడంలేదని దీంతో కార్మికులు (స్వీపర్లు) ఆనారోగ్యాలకు గురి అవుతన్నారని, ఉచిత బస్ సౌకర్యం వలన బస్టాండులో విపరీతమైరద్దీతో పని భారం పెరిగి పోతున్నదని, ఇకనైన కాంట్రాక్టర్ స్పంధించి స్వీపర్లకు వేతనాలు పెంచి, పరికరాలు అందజేయాని లేని పక్షంలో ఆంధోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. చ్చచమ్మ, రామకృష్ణ, పుల్లమ్మ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## నేరచరిత్ర మాని సమాజములో గౌరవంగా జీవించండి

**నంద్యాల, నవంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి ;** పాతనేరచరిత్ర జీవితానికి స్వప్తిపలికి సమాజములో గౌరవంగా జీవించాలని రౌడీషీటర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తు సూచించారు. అదివారము జిల్లా యస్‌పి సునీల్ షెరాన్ అదేశాల మేరకు నంద్యాలజిల్లా వ్యాప్తంగా అయా పోలీసు స్టేషన్‌లల్లోని రౌడీ షటర్లకు పోలీసు కౌన్సిలింగ్ ఇచ్చారు. వారు నేరచరిత్ర కలిగిన వారిని ఉద్దేశ్యించి మాట్లాడుతూ చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో జీవించాలని నేర ప్రవృత్తికి స్వప్తి పలకాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండలాని కోరారు. ప్రస్తుతము జీవిస్తున్న విదానాము జీవనోపాదికి చేస్తున్నవృత్తులపై అరా తీశారు. అసాంఘిక చట్టవ్యతిరేక కార్యాకలాపాలలోలమపాల్గొన రాదని మీపై నిరంతరము నిఘా ఉంటుందని పోలీసుల మాటాలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలల్లో పాల్గొంటే తప్పని సరిగా చట్ట ప్రకారము కఠినచర్యలు తీసుకోవడము జరుగుతుందని పోలీసు అదికారులు హెచ్చరించారు.



## ప్రతిఒక్కరు కర్మయోగం విశిష్టత, త్రైతసిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి



**కర్నూలు విద్య, నవంబరు 16, ప్రభాతవార్త:** త్రైతసిద్దాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానంను తెలియజేస్తుందని ప్రతిఒక్కరు కర్మయోగం విశిష్టత త్రైత సిద్దాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి కర్నూలు కమిటీ సభ్యులు పేర్కొన్నారు, ఆదివారం కర్నూలు పట్టణంలోని పోస్టల్ కాలనీలో త్రైతసిద్దాంత భగవద్గీత అనుబంధ త్రైత సిద్దాంత జ్ఞాన గ్రంధాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకమని మతాలు నిసిద్ధమని ప్రతిఒక్కరు తెలుసుకోవాలన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మగాలు విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, పరమాత్మ గురించి తెలుసుకోవడమే త్రైతసిద్దాంతం అన్నారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మనుడి బయటపడేసి మనిషికి ముక్తినిస్తాయన్నారు. తైతసిద్దాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కర్నూలు కమిటీ అధ్యక్షులు నాగయ్య, ప్రమీల, మధువాణి, కళ్యాణ్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## గ్రంధాలయ ఉద్యమకారులకు నివాళి



**పాములపాడు, నవంబరు 16, ప్రభాతవార్త:** పాములపాడు శాఖ గ్రంధాలయం నందు జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు డా.ఐయ్యంకి వెంకటరమణయ్య, పోతూరి నాగభూషణం, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, డా.ఎస్ఆర్ రంగనాథ్‌ల చిత్రపటాలకు సీనియర్ టీడీపీ నాయకులు కురువ యల్లయ్య, నాయకులు నాగిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, చంద్రుడు, వీరన్నలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.గ్రంధాలయ అధికారి సివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయం కొరకు పోరాటాలు చేసి గ్రంధాలయ అభివృద్ధికి పాటుపడిన నాయకులను ప్రతిఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత సమాజంలో సమాచారం అన్నివిధాలుగా అందుబాటులోకి వచ్చినప్పటికి గ్రంధాలయాలు నేటికి సామాన్య ప్రజలకు విద్యార్థులకు అన్నివిధాల సమాచారం తెలుసుకునేందుకు విజ్ఞానాన్ని పెంచుకునేం దుకు పుస్తకాలు, దిన పత్రికలు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. గ్రంధాలయ సేవలు ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అడవిపందుల దాడిలో అరటిపంట నష్టం



**మహానంది, నవంబరు 16, ప్రభాతవార్త:** మహానంది మండలం మజరా గ్రామ పంచాయితీ గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం సమీపంలో గాజులపల్లె గ్రామానికి రైతు గోడ పోగుల పెద్ద పుల్లయ్య తన రెండు ఎకరాల పొలంలో వేసుకున్న అరటి పిలకలను శనివారం రాత్రి అడవి పందులు దాడిచేసి నాశనం చేశాయని రైతు అవేదన వ్యక్తం చేశారు. ఆదివారం చలమ ఫారెస్టు బీట్ అఫీసర్ మద్దిలేటి స్వామి పరిశీలించారు. అడవి పందులే దాడిచేశాయని నిర్ధారించారు. ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామన్నారు.

## శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం ప్రాజెక్టు, నవంబరు 16, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా)జరిపించబడుతోంది. భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## విజ్ఞాన గనులు గ్రంథాలయాలు..



**కోసిగి, నవంబరు 16, ప్రభాతవార్త :** విజ్ఞానాన్ని అందించే గనులు గ్రంథాలయాలని సీనియర్ సిటిజన్ సిపి.ఈరన్న అన్నారు.. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కోసిగిలోని శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ దుళ్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వారోత్సవాలను పురస్కరించుకుని సీనియర్ సిటిజన్, గ్రంథాలయ పాఠకుడైన ఈరన్నను ఆహ్వానించారు.. ముందుగా గ్రంథాలయ వ్యవస్థాపకుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు.. ఈ సందర్భంగా ఈరన్నను మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఉండే పుస్తకాలను నిరంతరం చదువుతున్నట్లయితే ఎలాంటి పోటీ పరీక్షలకైన సిద్ధం అయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా జిల్లాకు మారుమూల ప్రాంతమైన ఈలాంటి కోసిగిలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం కోసిగి ప్రజలకు దక్కిన గౌరవమన్నారు.. అందుకే గ్రంథాలయాల్లో ఉండే సాహిత్య సంపదను తీసుకుని పట్టుదలతో చదివితే జ్ఞానంతో పాటు సమాజ బాధ్యతలను గుర్తించే వారుగా తయ్యారవుతారన్నారు.. అనంతరం సీనియర్ సిటిజన్ సిపి ఈరన్నకు దుశ్శాలువతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.. అలాగే గ్రంథాలయంకు వచ్చిన పాఠకులకు గ్రంథాలయ అధికారి దుళ్లయ్య బిస్కట్లు, చాక్లెట్లను పంపిణీ చేసారు..

## రైతులు ఇ క్రాప్ చేసిన పంట వివరాలు తప్పగా ఉంటే రైతు సేవాకేంద్రం సంప్రదించాలి - ఏఓ



**పగిడ్యాల, నవంబరు 16,ప్రభాతవార్త :** రైతులు ఇ క్రాప్ చేసిన పంటవివరాలు చూసుకుని తప్పుగా నమోదు చేసినట్లైతే రైతు సేవాకేంద్రం పగిడ్యాల వారిని సంప్రదించాలనీ మండల వ్యవసాయ అధికారి మురళీధర్ తెలిపారు. అదివారం ఆయన మాట్లాడుతూ పగిడ్యాల రైతులు ఖరీఫ్ 2025 సంవత్సరానికి పంటనమోదు పూర్తిఅయిందన్నారు. కావున రైతులు ఇ క్రాప్ చేసిన పంట వివరాలు చూసుకుని తప్పుజరిగివుంటే రైతు సేవా కేంద్రం సంప్రదించాలని అన్నారు. డెత్ అయినటువంటి రైతులు వారి కుటుంబ సభ్యులు నామినీ నమోదు చేయుటకు డెత్ సర్టిఫికెట్, కుటుంభ్యుల వివరాలతోకూడిన దృవీకరణప్రతం, పొలం పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, సెల్ నెంబరు తీసుకొని రైతు సేవా కేంద్రం రావాలనీ మండల వ్యవసాయ అధికారి మురళీధర్ కోరారు.

## గ్రంథాలయాలు నవీన దేవాలయాలు



**పగిడ్యాల, నవంబరు 16,ప్రభాతవార్త :** గ్రంథాలయాలు నవీన దేవాలయాలు అనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకున్నారు. గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ ఆధ్వర్యంలో ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ గ్రంథాలయం వల్ల విద్యార్థులకు , పాఠశాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. విద్యార్థ రోజు గ్రంథాలయం వచ్చి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కవిత్వం.. ఒక తీరని దాహం



**ఆదోనిలీగల్, నవంబరు16, ప్రభాతవార్త;** ప్రపంచం ఒక పద్మవ్యూహమని కవిత్వము ఒక తీరని దాహం అని మహాకవి శ్రీశ్రీ గారు అన్నట్లు వృద్ధాప్యంలో కూడా కవిత్వాన్ని రాస్తూ తన 75వ పుస్తకాన్ని జనజీవన స్రవంతిని ఆవిష్కరించిన నవయువ కవి సవప్పగారి ఈరన్న అని ఆవుల బసప్ప కొనియాడారు. ఆదివారం ఆదోనిలోని మండిగిరిలోని నైస్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ లో జరిగిన ఈ ఆవిష్కరణ సభకు సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు ఆవుల బసప్ప అధ్యక్షత వహించారు. జిల్లాలోని సీనియర్ కవి అయిన సవ్వప్పగారి ఈరన్న తన 75వ పుస్తకాన్ని విశ్రాంత తహసీల్దార్ షేక్షావలి ఆవిష్కరించారు. ఆ పుస్తకంలోని కవిత్వాన్ని డాక్టర్ సక్కిరి భాస్కర్ సమీక్షించారు. ఒక కవి ఇన్ని పుస్తకాలు, వివిధ ప్రక్రియల్లో రాయడం అంటే గొప్ప విషయమని, అలాంటి గొప్ప కవి సవప్ప గారి ఈరన్న అని చెప్పారు. ప్రభుత్వం ఈరన్నకు తెలుగు భాషా పురస్కారం అందించిందని ఆయన సేవలను కొనియాడారు. నిత్య జీవితంలో సామాన్య ప్రజలు అనుభవించే కష్టాలను తనదైన రీతిలో కవిత్వీకరించానని, కవి సవ్వప్పగారి ఈరన్న తన ఆత్మీయ పలుకులలో పేర్కొన్నారు. నవయువ కవి సవప్పగారి ఈరన్న రచనలు భావితరాలకు నిదర్శనమన్నారు.సాహితీ స్రవంతి సభ్యులు ఓంకార్, నల్లారెడ్డి, నరసప్ప, భాస్కర్, సుబ్బన్న, తరుణ్ పాల్గొన్నారు.

## ఘనంగా పుస్తక పఠన



**కోవెలకుంట్ల, నవంబరు 16,ప్రభాతవార్త :** విద్యార్థిదశలో పుస్తకాలు చదువడముజీవితము ఉన్నత శిఖరాలు అదిరోహించడానికి ఎంతో దోహదపడుతుందని గ్రందాలయ అదికారి బాలతిమ్మారెడ్డి అన్నారు. 72వ గ్రందాయల వారోత్సలవాల సందర్భముగా సంజామల గ్రందాలయంలో పుస్తక పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ విద్యార్థులు నిత్యము పుస్తకాలు చదివితే జీవితములో ఎంతో ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారని చెప్పారు.

## గ్రంథాలయాల సేవలను ప్రజలకు చేరువ చేయాలి



**గడివేముల, నవంబరు16, ప్రభాతవార్త;** గ్రంథాలయాల సేవలను ప్రజలకు చేరువ చేయాలని జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, గడివేముల గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గడివేముల శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు గ్రంథాలయాల సేవలను మరింత చేరువ చేయాలని, విద్యార్థులు నిత్యం పఠనం ద్వారా మరింతగా విజ్ఞానాన్ని పెంచుకోవచ్చన్నారు. సమాజాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకమన్నారు. నాగేశ్వర్‌రెడ్డి, గ్రామప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు



**వెల్దుర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులైన గాడిచెర్ల హరి సర్వోత్తమరావు, అయ్యంకి వెంకట రమణ, యస్.ఆర్.రంగనాథ్‌ల చిత్రపటాలకు ఆదివారం గ్రంథాలయాధికారిణి వి.తోటమ్మ విద్యార్థినీలు, పాఠకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో వెల్దుర్తి గ్రంథాలయాధికారిణి తోటమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఉద్యమకారులను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహ నాయుడు విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఆధార్ ఈకేవైసీ క్యాంపు ఏర్పాటు

**- పిల్లలకు ఆధార్ తప్పనిసరి - ఎంపీడీఓ జ్యోతి**

**దేవనకొండ, నవంబరు16, ప్రభాతవార్త;** ఈనెల 17వ తేదీన మండలకేంద్రమైన దేవనకొండ, నల్లచెలిమల-గుండ్లకొండ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధార్ ఈకేవైసీ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆధార్ క్యాంపులో ఈకేవైసీ, డబుల్ ఆధార్ వివరాలు, ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడం, పిల్లల ఆధార్‌ను ఎన్‌రోల్ చేయడం, చేర్పులు, మార్పులు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి పిల్లవాడికి ఆధార్‌కార్డు చేయించుకోవాలని సూచించారు.

## నేటి నుంచి కుష్టువ్యాధి గుర్తింపుపై సర్వే..



**కోసిగి, నవంబరు 16, ప్రభాతవార్త :** శరీరాన్ని క్షిణింపజేసే కుష్టువ్యాధిని గుర్తించేందుకు ఈ నెల 17వ తేది సోమవారం నుండి సర్వేను వైద్య సిబ్బంది ప్రారంభించనునా్నరు. కోసిగి మెడికల్ అధికారులు కుష్టు వ్యాధి నివారణకు సంబందించిన బ్యానర్‌తో పాటు కరపత్రాలను పంపిణీ చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహాలు గురించి మారుమూల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది..ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది.. ఇందుకు సంబందించి ఈ నెల 17వ తేది నుండి నవంబరు 30వ తేదీ వరకు లెప్రసీ కేసుల డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సిడిసి) ద్వారా 14 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షించి సర్వేలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వారికి తక్షణమే సత్వర చికిత్స అందించడం జరుగుతుంది.. అంతేకాక కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స ఇవ్వడం ద్వారా వ్యాధిని అరికట్టి అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు..మనిషి యొక్క చర్మంపై స్పర్శలేని మచ్చలు, నొప్పి లేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, కాళ్ళు చేతులు తిమ్మిర్లు ఉండడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేక పోవడం, కాళ్లకు చెప్పులు జారి పోవడం మొదలైన చర్యలు ఉంటే అవి కుష్టు వ్యాధి లక్షణాలుగా గుర్తించవచ్చని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. ఇందులో భాగంగానే సోమవారం నుండి మండలంలో ప్రతి ఇంటింటికి తిరిగి కుష్టు రోగులను గుర్తించే కార్యక్రమం నిర్వహించబడుతోంది..

## చెంచు గిరిజనులకు దుప్పట్లు పంపిణి



**శ్రీశైలం ప్రాజెక్టు, నవంబరు 16, ప్రభాతవార్త :** ఇష్టాకామేశ్వరి చెంచుగూడెం,చెరువు గూడెంలో నివసించే చెంచు గిరిజన కుటుంబాలకు ఆదివారంనాడు శ్రీశైలం జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వాలియానాయక్ 100 దుప్పట్లును శ్రీనివాసులు, జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో అందజేసినట్లు కొమరం బీం ఆదివాసి చెంచుగిరిజన సంక్షేమ సంఘం గౌరవ ఆధ్యక్షులు వై.అశీర్వాదం తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ మూడు నెలలు అడవిలో ఉన్న చెంచులకు చలి తీవ్రంగా ఉంటుంది కనుక ఈ రెండు గూడేలాకు పంపిణి చేయడం జరిగిందని అన్నారు.10వ తరగతి వరకు చెంచు యువతి,యువకులు చదువుకుంటే శ్రీశైలం జియంఆర్ పాల్‌టెక్నిక్‌లో చేర్చుకుంటామని, వారికి పీజులు కూడా కడతామని అన్నారు. తల్లితండ్రులు పిల్లలను చదివించాలని వారు కోరారు.

## వైభవంగా గంగమ్మదేవత ప్రతిష్ట ఉత్సవాలు



**క్రిష్ణగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంభాలపాడు చెరువు కట్టపై గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఆదివారం రోజు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో ముఖ్య అతిదిగా మాజీ జెడ్.పి.టి.సి కె.యి జయన్న విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.పండితుల వేద మంత్రోచ్చరణాల నడుమ శివస్వాములు,అయ్యప్ప స్వాముల శరుణఘోష నడుమ భక్తుల జయజయ ధ్యానాల నడుమ విగ్రహప్రతిష్ట జరిగింది.అమ్మవారికి సారె,చీర ప సుపు,కుంకుమ పూలు సమర్పించి మొక్కులుతీర్చుకున్నారు. ఈ ప్రాంతంలో గంగమ్మ దేవాలయం నిర్మాణంతో చెరువు నందు నీరు పుష్కలంగా ఉండి పంటలు బాగా పండుతాయని పండితులు తెలిపారు.హాజరైన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాలు జరిపించారు.

## హాస్టల్ ను తనిఖీ చేసిన శక్తీ టీం



**నంద్యాల హాస్పటల్, నవంబరు 16, ప్రభాతవార్త :** జిలా ఏఎస్పీ పి.జవాళి అల్పన్సెస్ ఉత్తర్వుల మేరకు పట్టణంలోని వైయస్సార్ నగర్‌లోని బుడగ జంగాల హాస్టల్‌ను నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం తనిఖీలు చేశారు. ఆదివారం తనిఖీలలో భాగంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసియ విద్యాలయ హాస్టల్ తనిఖీ చేసి సిసి కెమరాలు, విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయా లేదా అని అలాగే రికార్డులు, అటెండెన్స్ రిజిష్టర్, తనిఖీ చేశారు. విద్యార్థులకు శక్తి ఆఫ్ గురించి వివరించి వారిచే రిజిష్టర్ చేయించి అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో శక్తీ టీం సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, టీచర్లు సౌజన్య, లక్ష్మిదేవి, కమలాభీ, మమత, వసుంధర, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం



**దేవనకొండ, నవంబరు 16, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన దేవనకొండలో కురువ రవి ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్, జనసేన పార్టీ వీర మహిళ బోయ సరోజ ఆదివారం బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. తనవంతుగా బాధితా కుటుంబానికి రూ.3 వేలు సాయం అందజేశారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. కురువ రవి మృతి బాధాకరమని వాపోయారు. మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**దేవనకొండ, నవంబరు 16, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన దేవనకొండలోని గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం కేజీబీవీ విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ ఉద్యమ పితామహులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్‌లను స్మరించుకుంటూ నెహ్రూ గారిపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సహాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయాల ఏర్పాటు కోసం ఆనాడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్‌లను కృషి చేశారన్నారు. వారి సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.కేజీబీవీ పాఠశాల హెచ్ఎం సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడమే తమ వృత్తి ధర్మం



**వెల్దుర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త :** ప్రజల సమస్యలు తెలుసుకొని తీర్చడమే తమ వృత్తి ధర్మమని వెల్దుర్తి మేజర్‌గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్ అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని వార్డుల్లో ప్రజలను కోతులు, కుక్కలు కరుస్తూ చిన్నారులను, వృద్ధులను ఇబ్బందులు పెడుతున్నాయని ఆయా వార్డు ప్రజలు తమకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో తాము ఉన్నతాధికారులకు వివరించి నవంబర్ 7 నుంచి ఇప్పటివరకు వెల్దుర్తి పట్టణంలోని దాదాపు 293 కుక్కలు, 251 కోతులను ప్రత్యేక వాహనాల్లో పులివెందుల నుంచి వచ్చిన వారితో గ్రామపంచాయతీ సిబ్బందితో వాటిని పట్టుకొని ప్రజలకు ఎలాంటి హాని జరుగకుండా తరలించామన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో ఆర్యవైశ్యులు భాగమవ్వాలి..: మంత్రి టీజీ భరత్

**: ఆర్యవైశ్యుల కార్తీక వనభోజనం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్**



**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 16 ప్రభాతవార్త**
రాష్ట్ర అభివృద్ధిలో ఆర్యవైశ్యులందరూ భాగం అవ్వాలని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థల మైదానంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల కార్తీక వనభోజన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్ తో పాటు ఆర్యవైశ్య సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ మొత్తం 20 ఆర్యవైశ్య సంస్థలు కలిసి ఒకే చోట ఆర్యవైశ్యుల కార్తీక వన భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు .గత ఎన్నికల్లో 95 ఆర్యవైశ్యులు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేశారని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే తనకు రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించడంతోపాటు పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి ప్రాముఖ్యత గల శాఖను కేటాయించారని ఆయన వివరించారు. తెలంగాణలో, కర్ణాటక తమిళనాడు, రాష్ట్రాల్లోని మంత్రివర్గాల్లో ఒక్క ఆర్యవైశ్యునికి కూడా అవకాశం లేదని, కానీ ఆంధ్రప్రదేశ్లో మాత్రం తనకు అవకాశం ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఇక తాను మంత్రిగా కర్నూలు ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నానని వివరించారు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు సంబంధించి పదివేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, ఇది నేను మంత్రిగా ఉండడం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇమేజ్ వల్లే సాధ్యపడిందని వివరించారు. .ప్రతి ఒక్కరూ గోశాలకు వెళ్లి గోమాత సేవ చేయాలని దీని వల్ల వారు అనుకున్న పనులు పూర్తిస్థాయిలో నెరవేరుతాయి అని ఆయన వివరించారు. ప్రజలు తనను ఎల్లప్పుడూ అభిమానించే ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాసులు ఇచ్చుకో..కార్తిక దుఖాణం పెట్టుకో..?

**: శ్రీశైలంలో విచ్చలవిడిగా కార్తిక దుఖాణాలు..!**

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు16,ప్రభాతవార్త**
కార్తిక దీపాలు అమ్ముకునేందుకు దుఖాణం పెట్టుకో...కాసులు ఇచ్చుకో...?అన్నచందంలా శ్రీశైలక్షేత్రంలో దుఖాణాలకు దళారులు భలే గిరాకి పెట్టి సోమ్ము చేసుకున్నట్లు క్షేత్రంలో చర్చనీయాంశంగా మారింది.ఈ దళారులుకు తోడు కొందరు దిగువస్థాయి అధికారులు కూడా తోడై జోరుగా తాయిళాలకు పాల్పడినట్లు వైరల్గా మారింది.ఈ ఏడాది మల్లన్న ఆదాయంకు గండికోట్టి...? తానా అంటే తందనా అన్నట్లుగా సంబందిత యంత్రాంగం మిన్నకుండిపోవడం అశ్చర్యంకు గురిచేస్తుంది. విచ్చలవిడిగా దుఖాణాలు పెట్టుకోమని చెప్పి వస్సూల్లు...? పర్వంకు పాల్పడినట్లు క్షేత్రంలోని శాశ్వత దుఖాణాదారుల నుండి విమర్శలు వెల్లువేత్తుతున్నాయి.దళారులకు ఒప్పదం కుదుర్చుకున్నవారు కొందరు దీపాల అమ్మకాల్లో భక్తుల నడ్డివిరిచేలా అధిక రేట్లకు విక్రయించినట్లు గుసగుసలు వినబడుచున్నాయి.ప్రతి ఏడాది కార్తిక మాసంలో కార్తిక దీపాలు అమ్ముకునేందుకు దేవస్థానం వేలంపాటలు నిర్వహించి పాటల్లో పాల్గొన్న వారికే దుఖాణాలు పెట్టుకునేందుకు అవకాశం కల్పించేవారు.దాని ద్వారా మల్లన్నకు ఆదాయం సమకూరేది.ఈ ఏడాది దేవస్థానం తరుపున వేలంపాటలు ఎంత మేరకు నిర్వహించారన్నది ప్రశ్నర్ధాకం ఉంది.నిర్వహించి ఉంటే వేలంపాటల్లో ఎంతమంది పాల్గొ న్నారు..? ఎన్ని దుఖాణాలు పెట్టుకునేందుకు అవకాశం దేవస్థానం ఇచ్చింది...?వేలం పాటల ద్వారా మల్లన్నకు ఎంత ఆదాయం వచ్చింది...?అనేది ప్రశ్నలుగా మారాయి.క్షేత్రంకు నలువైపుల దుఖాణాలు పెట్టడంతో దళారులకు ఎంత...? సంబందితశాఖ వారికి ఎంత...?అన్నది వెలుగు చూడాల్సి ఉంది.ఈ విచ్చలవిడి దుఖాణాలు పెట్టిన విషయం క్షేత్రపాలనాధికారికి తెలిసే జరిగిందా? తెలియకుండా జరిగిందా...?అన్నది కూడా వెలుగు చూడాల్సి ఉంది.నలువైపుల వెలసిన దుఖాణాలపై ఆరా తీయకపోవడంలో అంతర్యం ఏమిటి..?క్షేత్రపాలనాదికారికి రాజాకీయ నాయకులు జోక్యం ఏమైన జరిగిందా..?అందుకేమిన్నకుండి పోయారా..? అన్న విషయంపై దుఖాణ దారుల్లో చర్చ జరుగుతుంది.ఇదే జరిగిఉంటే పరోక్షంగా మల్లన్న ఆదాయం తగ్గించేందుకు సహకరించి నట్లేనా..? అన్న అనుమానాలు కలుగమానడం లేదు.ఎది ఎమైప్పటికి మల్లన్నకు చేకూరే ఆదాయంపై అదికార యంత్రాంగం దృష్టి పెట్టాలి స్న అవసరం ఎంతైన ఉంది.

**ఈవో వివరణ:** కార్తికమాసంలో దుఖాణాల ఏర్పాట్లపై వివరణ కోరేందుకు చరవాణీ ద్వారా ప్రభాతవార్త ప్రయత్నించగా ఈవో స్పందించలేదు.





# తుంగభద్ర నది ఒడ్డున గుర్తు గుర్తుతెలియని మృతదేహం



**సి.బెళగల్ నవంబరు16 ప్రభావతవార్త :**
సివిల్ మండల పరిధిలోని ముడుమాల గ్రామ సమీపాన తుంగభద్ర నది ఒడ్డున ఆదివారం గుర్తు తెలియని మగశివం బయటపడింది ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు తెలిపిన ఫిర్యాదు మేరకు సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని గుర్తుతెలియని శివానికి కేసు నమోదు చేశారు మా ముద్దుల శవం కూలిపోగా గుర్తించడానికి వీలు లేనంతగా ఉంది వెంటనే ఎస్సై కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫోరనిక్స్ ప్రొఫెసర్ గారైన డాక్టర్ శ్రీ బ్రహ్మాజీ గారు ఘటనా స్థలానికి వచ్చి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు మృతుడికి ఎడమ భుజం పై ఎస్ యు అనే అక్షరము పచ్చబొట్టు ఉన్నట్లు డాక్టర్ బ్రహ్మాజీ గుర్తించారు ఎవరికైనా మృతుడి ఆచూకీ తెలిసినచో పోలీస్ స్టేషను సంప్రదించవలసినదిగా ఎస్ఐ తెలిపారు

# నేడు నంద్యాలలో గ్రీవెన్సు

**నంద్యాల,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి**



నేడు నంద్యాల కలెక్టరేట్లో ప్రజా సమస్యలు పిర్యాదులు గ్రీవెన్సు కార్యాక్రమము నిర్వహిస్తునట్లు కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈగ్రీవెన్సు కార్యక్రమము ఒక్క జిల్లా కేంద్రములోనే కాకుండా అన్ని డివిజన్, నియోజక వర్గం, అన్ని మండలాల్లో నిర్వహించడము జరుగుతుందని చెప్పారు. అక్కడ మీ సమస్యలు చెప్పిన కూడా అన్లైన్ ద్వారా మాకు చేరుతాయని చెప్పారు. కావున ప్రయాస పడిజిల్లా కేంద్రమునుకు వచ్చి అర్జి ఇవ్వడము కంటే అక్కడే దగ్గరలో ఉన్న మండల కేంద్రాల్లో మీ సమస్యలను వివరించాలని చెప్పారు. జిల్లా కేంద్రములో జరిగే గ్రీవెన్సుకి జిల్లా అదికారులు తప్పక హాజరు కావాలని కలెక్టరు సూచించారు.

# వైసీపీ నాయకులు తప్పడు ఆరోపణలు చేస్తే సహించం

**: టీడీపీ నాయకులు కబ్జా లు చేసి ఉంటే వైసీపీ నాయకులు నిరూపించాలి.**



**ఎమ్మిగనూరు. నవంబర్ 16 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు మండల పరధిలోని గుడెకల్ గ్రామంలో అక్రమంగా వైసీపీ నాయకుల సమక్షంలో వారు కబ్జాలు చేసి టీడీపి పై తప్పడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని గుడెకల్ దేవదాసు, బోయ ఎలకన్న, బోయ అయ్యన్న, అంజి నేయులు, కౌలుట్ల అన్నారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ గుడెకల్ గ్రామం లోని సర్వే నెంబర్ 294 లో 1.14ఎకరాల ప్రభుత్వ భూమిలో వైసీపీ నాయకుల అండతో స్థలం పక్కన లో నివాసం ఉన్న వైసీపీ కార్యకర్తలు కబ్జా చేసి అక్రమంగా నివాసాలు ఏర్పాటు చేసుకోవడానికి సిద్ధం చేశారు. అక్రమ నివాసాల పై టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశామని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా పాతిన కర్రలును అధికారులు సమక్షములో తొలగించారు. వైసీపీ నాయకులు 2019అధికారం లో ఉన్నప్పుడు శ్రీరాం నగర్ లో 10ఎకరాలలో అక్రమంగా బండలు పాతి స్వాధీనం చేసుకున్నారు. మా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ప్రజలకు మేలు చేయడం మాత్రమే తెలుసునని, అక్రమాలు చేయడం, రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు పెట్టడం తెలియదన్నారు. కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే గ్రామ కంఠం భూమిలో వాల్మీకి భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చామన్నారు. గ్రామంలో ఎక్కడైనా టీడీపీ నాయకులు కబ్జాలు చేసినట్టు వైసీపీ నాయకులు నిరూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు పాల్గొన్నారు.

# సిఐ సతీష్ మృతి పై.. ఆగ్రహం

**: సీబీఐ దర్యాప్తుకై డిమాండ్**
**: కర్నూలులో 17న ఆందోళన పిలుపునిచ్చిన కుమ్మరి సంఘం**

**డోన్, నవంబర్ 16 ప్రభాతవార్త:**
కుమ్మరి శాలివాహన ముద్దుబిడ్డ, పత్తికొండకు చెందిన డైనమిక్ అధికారి సిఐ కుమ్మరి సతీష్ కుమార్ మరణంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని శాలివాహన సంఘం పెద్దలు, నాయకులు ఈమేరకు సమావేశమై ఈ సంఘటనలో నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టేందుకు నిర్ణయించిన విషయాన్ని శాలివాహన (కుమ్మరి) కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గార్లదిన్నె సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుగ్గలి నాగేంద్ర, రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మద్దయ్య, సోమేష్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్, సుబ్బయ్యతో పాటు కుల పెద్దలు సమావేశమై ఉద్యమంపై చర్చించారు.ఉమ్మడి కర్నూలు జిల్లా శాలివాహన సోదరులంతా సోమవారం ఉదయం 10 గంటలకు, కర్నూలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట దీక్ష, ధర్నాకు హాజరవుతూ తమ ఐక్యతను చాటాలని నిర్ణయించారు.

# శ్రీశైలంకు 25 కోట్లు ఇచ్చేందుకు టిటిడి హామీ: చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు16, ప్రభాతవార్త**



శ్రీశైల మల్లన్న దర్శనార్ధం వచ్చే భక్తుల సౌకర్యార్ధం ప్రకాశం జిల్లా దోర్నాల్లో డార్మంటరి,సత్రంను నూతనంగా నిర్మించేందుకు రూ.25 కోట్లను మంజూరు చేయాలని టిటిడి ఈవో అనిల్సింఘల్ ను కొరినట్లు శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్నాయుడు తెలిపారు.దోర్నాల్లో రాత్రి 9గంటలు దాటితే అటవీశాఖ వారు చెక్పోస్టు మూసివేస్తుండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు.సమయం దాటిన తరువాత భక్తులు ఇబ్బందులు పడకుండా వారికి వసతి ఏర్పాటుకు డార్మంటరి ఉపయేగపడుతుందని చెప్పారు.అదే విధంగా శ్రీశైలంలో కూడా ఒక నూతన డార్మంటరిని ఏర్పాటుకు కూడా కొరడం జరిగిందని వివరించారు.అడిగిన వెంటనే టిటిడి ఈఓ స్పదించి రూ.25 కోట్లును ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసారని తెలిపారు.టిటిడి ఇంజనీర్లు శ్రీశైలదేవస్థానం ఇంజనీర్లుతో కూడా మాట్లాడించారని చెప్పారు.త్వరలోనే రఫ్ ఎస్టిమేషన్స్ పూర్తి అయిన తరువాత టిటిడి బోర్డు సమావేశంలో చర్చించి అనంతరం శ్రీశైలంకు నిధులు మంజూరు చేసేందుకు అంగీకారం తెలుపనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకు,ఈవో అనిల ్సింఘల్కు,జెఈఓకు,సభ్యులకు శ్రీశైలం ధర్మకర్తల మండలి తరుపున ధన్యవాదములు తెలపడం జరుగుతుందన్నారు.

# రాష్ట్ర స్థాయి పత్తి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం**

**కర్నూలు నవంబర్ 16 ప్రభాతావార్త ప్రతినిధి :**



ఈనెల 18 19 తేదీల్లో పత్తి రైతుల రాష్ట్ర సదస్సు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆదోనిలో జరుగుతుందని అందులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం అన్నారు ఈరోజు కర్నూలు లోని చంద్రా రాజేశ్వరరావు భవన్ లోపత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పత్తి పంట చాలా తక్కువ గా వచ్చిందని అధికవర్షాల వల్ల గులాబీ రంగు పురుగు వల్ల పంట దెబ్బతిన్నదని ఒక ఎకరా పత్తి పండించడానికి రైతుకు 80000 దాకా ఖర్చు అవుతుందని కానీ దానికి తగ్గట్టుగా దిగుబడి రావటం లేదని అన్నారు ఒక ఎకరాకు 15 క్వింటాళ్ల పైగానే దిగుబడి రావాల్సిన పత్తి కేవలం నాలుగైదు క్వింటలు మాత్రమే వస్తున్నదిఅని దీనిని మార్కెట్లో వ్యాపారస్తు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు సిసిఐ ద్వారా కొనుగోలు చేసే ధర ఎనిమిది వేల రూపాయలు ఏమాత్రం సరిపోవడం లేదు కనీసం ఒక క్వింటారు. 12000 ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని మరియు సిసిఐ అధికారులు తేమ శాతం ఎక్కువ ఉందనే పేరుతో పత్తిని కొనడం లేదు వెనక్కు పంపుతున్నారు దీనివల్ల రైతులు చాలాఇబ్బంది పడుతున్నారుఅని పత్తి రైతుకు కూలీలఖర్చులు, వ్యవసాయానికి పెట్టుబడి చాలాపెరిగిపోయిందని ఈ విధంగా రైతులు పంటలను పండించలేని పరిస్థితి ఏర్పడిందిఅని అంతేగాక పత్తి తీయటానికి ఒక కిలోకి 15 రూపాయలు దాకా కూలీలు డిమాండ్ చేస్తున్నారు కావున జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పత్తి తీసే కూలీలను ప్రభుత్వమే భరించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు అంతేకాక రైతులు పండించిన పంటలను పత్తి ఇతర పంటలను మార్కెట్కు తీసుకురావడానికి అయ్యే (రవాణా) ట్రాన్స్పోర్ట్ ఖర్చు కూడా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు ఉల్లి టమోటా మిరప పత్తి మెదలగు అన్ని రకాల పంటలు ఈ సంవత్సరం పూర్తిగా దెబ్బతిన్నాయి అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారుఅలాగే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు అన్నదాత సుఖీభవ డబ్బులు ఇంత వరకు పూర్తిగా ఇవ్వలేదు కావున తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఇచ్చే డబ్బును పెంచాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని వ్యవసాయాన్ని లాభదాయకంగా తీసుకుపోవాలని అన్నారు చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల గురించి చాలా మాట్లాడిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు రైతుల గురించి పట్టించుకోవడం లేదు ఈయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడి రైతులను మోసం చేస్తున్నారుఅని దగా చేస్తున్నాడుఅని ఈ నేపథ్యంలో ఈనెల 18 19వ తేదీల్లో రాష్ట్రంలో 26 జిల్లాల నుండి పత్తి రైతులు అత్యధికంగా వస్తున్నారు వస్తున్నారని . ఈ సమ్మేళనానికి ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు క్షీరసాగర్ జాతీయ కార్యదర్శి రాగుల వెంకయ్య మాజీ వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరా రెడ్డి రైతు సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుజ్జులఈశ్వరయ్య రామచంద్రయ్య కేవీపీ ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య హాజరవుతున్నారు కావున రైతులు వేలాదిగా తరలివచ్చి ఈ రైతుల సమ్మేళనం జయప్రదం చేయాలని వారు అన్నారు ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా శాఖ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు కల్లూరు మండల రైతు సంఘం కార్యదర్శి రాముడు దొడ్డిపాడు భాష తదితరులు పాల్గొన్నారు

# పెద్దకడబూరులో.. ఉచిత వైద్య శిబిరం

**: ఉచితంగా మందులు , కంటి అద్దాలు పంపిణీ !**
**: శిబిరాన్ని పరిశీలించిన ఎస్సై నిరంజన్ రెడ్డి , టిడిపి నేతలు**

**పెదకడూరు నవంబర్ 16 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఆదివారం స్థానిక ఎంపీపీ మెయిన్ పాఠశాల దగ్గర ఎమ్మిగనూరు ఆర్కే కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరాన్ని ఎస్సై నిరంజన్ రెడ్డి టిడిపి నాయకులు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు మల్లికార్జున, తలారి అంజి, బొగ్గుల నరసన్న ఈరన్న ఓబులేసు నరసింహ తదితరులు సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు డాక్టర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధులు పిల్లలకు ఉచితంగా కంటి వైద్య సేవలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు , అద్దాలు పంపిణీ చేశారు మరి కొంతమందిని కంటి ఆపరేషన్ కొరకు రెఫర్ చేశారు సందర్భంగా ఎస్సై నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఇలాంటి శిబిరాలు మరికొన్ని గ్రామాల్లో నిర్వహించాలని వైద్యులను కోరారు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల డాక్టర్ హేమంత్ కుమార్ ను ఎస్ఐ నిరంజన్ రెడ్డి , టిడిపి నాయకులు అభినందించారు



# నూతన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు..!



**ఎమ్మిగనూరు క్రైం, నవంబర్ 16 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు ల్యాబ్ టెక్నీషియన్ లు ఒక గ్రూప్ గా ఉంటూ అందరూ కలిసి కట్టుగా పని చేయాలనే లక్ష్యంతో ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్వీ స్కాన్ సెంటర్ నందు నూతన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఏళ్లతరబడి అసోసియేషన్ లేక ల్యాబ్ టెక్నీషియన్ ల సమస్యలు ఏవరికి చెప్పుకోవాలో అర్థం కాక సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మిగనూరులో ఒక ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ పెడితే బాగుంటుంది అనే ఆలోచనతో అందరి సలహా మేరకు ఒక యూనియన్ (ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్) ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ లో ప్రెసిడెంట్ కె. భీరప్ప (ఆపిల్ ల్యాబ్ ), వైస్ ప్రెసిడెంట్ సూర్య బాబు (స్టార్ ల్యాబ్), సెక్రటరీ కె. హరిబాబు (జేఎస్ ల్యాబ్), జాయింట్ సెక్రటరీ నాగరాజు (ఆర్బిట్) , ట్రెజరర్ హరి (రేఖ హాస్పిటల్) , జాయింట్ ట్రెజరర్ సత్యన్న (రవి తేజ ల్యాబ్) , కన్వీనర్స్ వీర కుమార్ (సూర్య ల్యాబ్) , కన్వీనర్ రాజా రమేష్ (ఈశ్వర్ ల్యాబ్) , కన్వీనర్ యాకోబు (ఎంఎం ల్యాబ్) , కన్వీనర్ శేఖర్ , సోషల్ మీడియా యూ. రఘు యూనియన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# వాల్మీకుల ఎస్టీ సాధన కోసం లక్ష మందితో బహిరంగ సభ.

**: ఎమ్మెల్సీ బీటీ నాయుడు.**

**ఆదోని నవంబర్ 16 ప్రభాతవార్త :**



వాల్మీకులను ఎస్టీ జాబితాలో త్వరలోనే ఆంధ్ర రాష్ట్రంలో లక్ష మంది వాల్మీకులతో ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అనే నినాదంతో భారీ బహిరంగ సభకు శ్రీకారం చుట్ట బోతున్నామని వాల్మీకులందరూ ఏకమై ఎస్టీ సాధన కోసం రావాలని ఎమ్మెల్సీ బీటీ నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ఆదోని పట్టణంలోని జేపీ గార్డెన్లో ఏర్పాటుచేసిన వాల్మీకుల వనభోజనానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ 2017లో డిసెంబర్ 12వ తేదీన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వాల్మీకుల ఎస్టీ సాధన అక్కడికి ఆగిపోయింది అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉండడంతో రాబోవు రోజుల్లో వాల్మీకుల ఎస్టీ సాధన కొరకు రాష్ట్రంలోని వాల్మీకులు అందరితో కలిసి త్వరలోనే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అనే నినాదంతో సభను ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లను సభకు పిలిచి ఎస్టి సాధన కోసం కృషి చేస్తామన్నారు. వాల్మీకులందరూ ఆదికవి వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని భక్త ప్రహ్లాద, వాల్మీకి శబరి స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలన్నారు. అంతకుముందు వాల్మీకులు ఎమ్మెల్సీ బీటీ నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథి, మున్సిపల్ చైర్ పర్సన్ సిహెచ్ లోకేశ్వరి, గుడిసె కృష్ణమ్మ, ఆరికల్ రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో స్టంట్ లు చేస్తున్న వారిపై.. ప్రత్యేక డ్రైవ్

**: ఆటలతో స్టంట్ లు చేస్తూ పట్టుబడిన నలుగురు యువకులు**



**కర్నూలు నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , వారి సిబ్బందితో కలిసి ఆదివారం కర్నూలు నగర శివార్లలో కొంతమంది ఆటోల డ్రైవర్లు స్నేక్ డ్రైవ్ మరియు స్టంట్ లు చేస్తూ వీడియోలు తీసుకోవడం పై కర్నూల్ పోలీసులకి సమాచారం అందింది.ఈ విషయం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆటోలతో స్టంట్ లు చేస్తున్న 4 గుర్ని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి పై కేసులు నమోదు చేసి, రోడ్డు ప్రమాదాలపై కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ చేసారు.ఎవరైనా ఈ విధంగా ఆటోలతో స్టంట్ లు, రాష్ డ్రైవింగులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినట్లయితే కర్నూల్ ట్రాఫిక్ పోలీసులకు గాని , డయల్ 112 కి గాని, డయల్ 100 కి గాని సమాచారం అందించాలని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సు రుద్దీన్ కర్నూల్ పట్టణ ప్రజలకు తెలిపారు.

# బాలలు బడిలో ఉండేవిధంగా చూడాలి



**కర్నూలు విద్య, నవంబరు 16, ప్రభాతవార్తః**
బాలలు బడిలో ఉండేవిధంగా చూడాలని డిపిఆర్వో జయమ్మ పేర్కొన్నారు. బాలల దినోత స్వాన్ని పురస్కరించుకొని జిల్లా చైల్డ్ రైట్స్ఫోరం మరియు ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ ఆధ ్వర ్యంలో తయారుచేయు బదిన బాలల దినోత్సవ వారోత స్వాల పోస్టర్ను స్థానిక ప్రెస్ క్లబ్ పాయింట్ నందు స్పెషల్ బెటాలియన్ డిఎస్పీ మహబూబ్ బాష, డిపిఆర్వో జయమ్మ చేతుల మీదుగా పోస్టర్ను విడుదల చేశారు. ఈసందర ్భంగా డిఎస్పీ మహబూబ్ బాష మాట్లాడుతూ పూర్వం పిల్లలనుచూసుకోవడానికి ఉమ్మడి కుటుంబ సభ్యులుండేవారని ఇప్పుడు కొత్త కొత్త పద్ధతులతో మోసపోతున్నారని వారిని వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఈసమాజంపై ఉందన్నారు. డిపిఆర్వో జయమ్మ మాట్లాడుతూ పేదరికం వల్ల పిల్లలను అనేక రుగ్మతలకు గురిచేసి వారి హక్కులను హరించివేస్తున్నారని బాలలను బడిలో ఉంచాలని వారు రోడ్లపై అడుకోవడం నిర్మూలించాలన్నారు. ఈకార్యక్రమంలో చైల్డ్ రైట్స్ ఫోరం అధ్యక్షులు కే విజయరాజు, ఏపీ ప్రో చైల్డ్ రైట్స్ రీజినల్ కన్వీనర్ బత్తుల చిన్నయ్య సభ్యులు స్టాలిన్, లెనిన్, ఎం బాలస్వామి, తేజ, ప్రభు, సొసైటి అధ్యక్షురాలు యం సంతోష్లు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు భూమి పూజ..

**: వైకుంఠం ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తాం**



**చిప్పగిరి, నవంబర్, 16, ప్రభాతవార్త**
మండలంలోని నేమకల్లు గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టి ఏడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తామని చిప్పగిరి మండలం టిడిపి అధ్యక్షుడు లాయర్ షేక్షావలి, మాజీ ఎంపీపీ పాముల పద్మావతి మరిది సన్నప్ప, కాంట్రాక్టర్ సుంకన్న, సంఘాల చంద్ర, సంఘాల భాస్కర్, నేమకల్లు నాగరాజు, తదితరులు పేర్కొన్నారు. ఆదివారం వైకుంఠం ఆదేశాల మేరకు 10 లక్షల సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వైకుంఠం దంపతులు శివప్రసాద్ జ్యోతి ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు.

# ప్రైవేటీకరణను అడ్డుకుంటాం..

**: ప్రజా సంతకాలతో వారికి బుద్ధి చెబుతాం**
**బి బజారి రెడ్డి, డి నజీర్ అహమ్మద్**

**ఎమ్మిగనూరు క్రైం, నవంబర్ 16 ప్రభాతవార్త :**



ప్రజల ఆరోగ్య హక్కులను అమ్మకానికి పెట్టే కూటమి టిడిపి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గళం విప్పింది.ప్రజల భవిష్యత్తు రక్షణ కోసం, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను అడ్డుకోవాలనే లక్ష్యంతో 16వ వార్డులో "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం ఊపందుకుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మరియు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కె. చెన్నకేశవరెడ్డి నాయకత్వంలో జరిగింది. 16వ వార్డు ఇన్చార్జ్ బి. బజారి రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , 15వ వార్డు ఇన్చార్జ్ సయ్యద్ ఫయాజ్ , వార్డు నాయకులు ప్రజలతో కలిసి ఏక స్వరంగా నినదించారు. ప్రజల మెడికల్ కళాశాల ప్రజల చేతుల్లోనే ఉండాలని వార్డు అంతా ప్రతిధ్వనించిన నినాదాలు ప్రజల సంకల్పానికి ప్రతీకలు. ప్రతి సంతకం ఒక గళం.. ప్రతి గళం ఒక హామీ ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం ప్రజల పోరాటం ఇక వెనక్కి తగ్గదన్నారు.